# ప్రజా పాలనకు శ్రీకారం

- ఆరు గ్యారెంటీ స్కీముల కోసం దరఖాస్తులు షురూ
- జిల్లాలో తొలి రోజు 75 గ్రామ సభల నిర్వహణ
- గ్రామానికి రెండు నుంచి నాలుగు కౌంటర్ల ఏర్పాటు
- హెల్ప్‌డెస్క్, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు
- ప్రజలకు అవగాహన, ప్రచారం కల్పించని యంత్రాంగం
- ప్రభుత్వ విప్ ఐలయ్య, ఎమ్మెల్యేలు కుంభం, వేముల


వలిగొండ: నాతాళ్లగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


రామన్నపేట: నిధానపల్లి ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. జిల్లాలో 2,18,807 కుటుంబాలకు సంబంధించి 51 బృందాలతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మున్సిపాలిటీల్లో 14, గ్రామీణ ప్రాంతాల్లో 37 బృందాలను నియమించారు. ఆయా చోట్ల దరఖాస్తుల స్వీకరణకు 1,961కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయా చోట్ల ప్రజా ప్రతినిధులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలేరు, మోటకొండూరు మండలాల్లో విప్ బీర్ల ఐలయ్య, వలిగొండలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రామన్నపేటలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు.

### 75 గ్రామసభల నిర్వహణ

జిల్లా వ్యాప్తంగా గురువారం 74 గ్రామసభలు నిర్వహించారు. మండలానికి రెండు నుంచి నాలుగు గ్రామాల చొప్పున దరఖాస్తులు స్వీకరించారు. జనాభాకు అనుగుణంగా ఒక్కో గ్రామం, మున్సిపాలిటీ వార్డుల్లో రెండు నుంచి ఐదు కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు దరఖాస్తులు తీసుకున్నారు. ఉదయం ప్రారంభ సమయంలో సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ప్రజాపాలనలో భాగంగా ఇబ్బందుల్లేకుండా అధికారులు ఏర్పాటు చేశారు. టెంట్, కుర్చీలు, టేబుళ్లు, క్యూలైన్ బారికేడింగ్స్, దరఖాస్తులు, మంచినీటి సౌకర్యం తదితర వసతులు కల్పించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లు పెట్టారు. దరఖాస్తు స్వీకరించిన తదుపరి వెంటనే రసీదు ఇచ్చారు. కాగా శుక్రవారం రెండో రోజు జిల్లాలో 77 గ్రామసభలు నిర్వహించనున్నారు.


చౌటుప్పల్ : లింగారెడ్డిగూడెంలో దరఖాస్తు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

### ప్రచారం లోపం.. స్పందన అంతంతే..

ఏదైనా కార్యక్రమం అమలు చేయాలంటే ప్రత్యేక ప్రణాళిక అవసరం. జిల్లా నుంచి కింది స్థాయి వరకు సమన్వయం ఉండాలి. ప్రజలను భాగస్వామ్యం చేసే కార్యక్రమాలు చేపట్టాలి. కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకొంటున్న తఆరు గ్యారెంటీల్లో భాగంగా చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణపై ప్రచారం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ప్రజాపాలనపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశాలున్నా.. ఎక్కడా ఆ పరిస్థితి కనిపించలేదు. ఫలితంగా ప్రజాపాలనకు ప్రజల నుంచి స్పందన కొరవడింది. దరఖాస్తు చేసుకునేందుకు తక్కువగా సంఖ్యలో వచ్చారు. కొన్ని చోట్ల ప్రజలు లేక కౌంటర్లు వెలవెల బోయాయంటే అర్థం చేసుకోవచ్చు. మోత్కూరు, భువనగిరి, చౌటుప్పల్‌లో కేంద్రాల వద్ద జనమే లేరు.

### తొలి రోజు దరఖాస్తులు ఇలా..

| మండలం | దరఖాస్తులు |
|---|---|
| అడ్డగూడూరు | 418 |
| ఆలేరు | 510 |
| ఆత్మకూర్ | 423 |
| పోచంపల్లి | 401 |
| భువనగిరి | 519 |
| బీబీనగర్ | 447 |
| బొమ్మలరామారం | 463 |
| చౌటుప్పల్ | 418 |
| గుండాల | 397 |
| మోటకొండూరు | 591 |
| నారాయణపురం | 788 |
| రాజాపేట | 192 |
| రామన్నపేట | 647 |
| తుర్కపల్లి | 694 |
| వలిగొండ | 610 |
| యాదగిరిగుట్ట | 368 |
| మోత్కూరు | 188 |
| మున్సిపాలిటీల్లో | |
| ఆలేరు మున్సిపాలిటీ– | 104 |
| భూదాన్ పోచంపల్లి– | 484 |
| భువనగిరి– | 695 |
| చౌటుప్పల్– | 727 |
| మోత్కూరు– | 792 |
| యాదగిరిగుట్ట– | 256 |

మొత్తం దరఖాస్తులు 11,132

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : నిరుపేద కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణను మండలంలోని నాతాళ్లగూడెం, సంగెం గ్రామాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయని తెలిపారు. మండలంలోని దాసిరెడ్డిగూడెం, అక్కంపల్లి, వర్కట్‌పల్లి, మాందాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ ఎం.భాస్కర్ రావు, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి శేఖర్‌రెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనర్సింహ, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్ సర్పంచ్ కీసరి రాంరెడ్డి, ఉలిపె మల్లేశం, కొమిరెల్లి సరితా సంజీవరెడ్డి, సోలిపురం సాగర్‌రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహ, ఎంపీటీసీలు మోటె నర్సింహ, నోముల మల్లేశం, ఎంపీడీఓ గీతారెడ్డి, పాల్గొన్నారు.


భువనగిరి 8వ వార్డులో దరఖాస్తు స్వీకరిస్తున్న కౌన్సిలర్ స్వామి

## అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

భువనగిరి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న ఆరు గ్యారెంటి పథకాలకు అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మొదటి రోజు భువనగిరి పట్టణంలోని 15, 18, 23, 26వ వార్డుల్లో నిర్వహిచారు. 23వ వార్డులో డీసీపీ రాజేష్‌చంద్ర, ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు. అలాగే భువనగిరి మండలంలో కేసారం, బొల్లెపల్లి గ్రామాల్లో తాసీల్దార్ అంజిరెడ్డి, పెంచికల్‌పహడ్, రామచంద్రాపురం గ్రామాల్లో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఏ పథకానికి ఎవరు అర్హులని గుర్తించుకుని దరఖాస్తు అందజేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు అందె శంకర్, పడిగెల రేణుకాప్రదీప్, ఈరపాక నర్సింహ,పొత్నక్ ప్రమోద్‌కుమార్‌పాల్గొన్నారు.

- భువనగిరి సిటీ: పట్టణ కేంద్రంలోని 8వ వార్డులో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పంగరెక్క స్వామి, కో ఆప్షన్ సభ్యురాలు ఇట్టబోయిన సబితాగోపాల్ ,లక్ష్మి ,ధన లక్ష్మి పాల్గొన్నారు.
- చౌటుప్పల్ :మున్సిపాలిటీపరిధిలోని 1,2,3 వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి వార్డులో 4 ప్రత్యేక కౌంటర్లు, ఒక హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆయా వార్డుల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు,ఆర్డీఓ జగన్నాథరావు, ఏసీపీ మొగులయ్య, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, సీఐ దేవేందర్, విద్యుత్‌శాఖ డీఈ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండ మీద మల్లేశ్ పాల్గొన్నారు.
- చౌటుప్పల్‌రూరల్ : దామెర,చింతల గూడెం గ్రామాల్లో తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్ కు మార్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. దామెరలో 167 ని వాసాలు, చింతలగూడెంలో 132 నివాసాలు గల చిన్న గ్రామ పంచాయతీలు కావడంతో తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి.
- భూదాన్ పోచంపల్లి: మండలంలోని భీమనపల్లి, జలాల్‌పూర్ గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ముక్తాపూర్, 13వ వార్డు డైహౌస్ భవనంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, చేనేత జౌళి శాఖ ఏడీ విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలతా మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, తాసీల్దార్ వీరా భాయ్, ఎంపీడీఓ బాల శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఏఓ ఎజాజ్ అలీ ఖాన్, ఎంఆర్ఐ. వెంకట్ రెడ్డి సర్పంచులు కంటే రాములు, పర్ని రజితామల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి హామీని అమలు చేస్తాం : ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని నిధానపల్లి, బోగారం, బాచుప్పల, సూరారం గ్రామాల్లో ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు నిధానపల్లి మల్లన్న గుట్టపై ఎమ్మెల్యే వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100రోజుల్లో ఆరు గ్యారంటీలను అ మ లు చేస్తామన్నారు.కార్యక్రమంలో జ డ్పీటీసీ పున్న లక్ష్మీజగన్‌మోహన్, నార్మక్స్ డైరక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, తాసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ జలేందర్ రెడ్డి, సర్పంచులు గుత్తా నర్సింహారెడ్డి, పోలబోయిన ఆండాలూనర్సింహ, ఎంపీటీసీలు గోగు పద్మాసత్త య్య, ఎండీ రేహాన్, మడూరి జ్యోతీప్రభాకర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ మండలం దామెరలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి


భువనగిరి: 23వ వార్డు ప్రజాపాలనలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు


భూదాన్‌పోచంపల్లి : భీమనపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, తాసీల్దార్ వీరాభాయ్


భువనగిరి : బొల్లెపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న తాసీల్దార్ అంజిరెడ్డి